# అస్థిత్వ  ఉద్యమాల  ఆది గురువు

# మహాత్మా జోతిబా ఫూలే



శ్రీ జి. లక్ష్మీ నరసయ్య

ప్రముఖ కవి, రచయిత, సాహితీ విమర్శకుడు.

మహాత్మా జోతిరావు  ఫూలే 190 వ జయంతి.సందర్భంగా

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము

ఏర్పాటు చేసిన సదస్సులో వెలువరించిన ప్రసంగపాఠం

మహాత్మా  జోతిరావు   ఫూలే  అధ్యయన కేంద్రం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము

నాగార్జుననగరం.

శ్రీ జి. లక్ష్మీ నరసయ్య

ప్రచురణ సంఖ్య : 2
ఏప్రిల్ 11, 2016

సంపాదకుడు
ఆచార్య అబ్దుల్ నూర్ బాషా
సంచాలకులు
మహాత్మా జోతిరావు ఫూలే అధ్యయన కేంద్రం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయము
నాగార్జుననగరం, ఆంధ్రప్రదేశ్.

ప్రింటర్
సాయి సుధా ప్రింటర్స్
విజయవాడ- 10
ఫోను: 9440276959

# అస్థిత్వ ఉద్యమాల ఆది గురువు మహాత్మా జోతిబా ఫూలే

"ఈ పురోగామి పండితుల పూర్వీకులు కనుక నిజంగా దేశభక్తి అర్థాన్ని అవగాహన చేసుకొని ఉన్నట్లయితే, వారు రాసిన పుస్తకాల్లో వ్యాసాల్లో తమసొంత దేసీయులయిన శూద్రుల్ని జంతువులుకన్నా తక్కువగా పరిగణించి ఉండేవాళ్ళు కాదు." జోతిబా ఫూలే (గులాంగిరి). దేశభక్తి, జాతీయవాదం గురించి మాట్లాడిన తనకాలపు బ్రాహ్మణ మేధావుల గురించీ నాయకుల గురించీ మహాత్మా జోతిబా ఫూలే చేసిన వ్యాఖ్య ఇది. దేశభక్తి అంటే కులంకారణంగా తోటి దేశీయుల్ని జంతువులుకన్నా హీనంగా చూడటం కాదని ఫూలే ఇక్కడ స్పష్టం చేస్తున్నాడు ఒక పక్క కుల వైషమ్యాలనీ, పీడనని నిత్యం పాటిస్తూ మరోక్క జాతీయవాదం గురించి ఉపన్యాసాలిస్తున్న ఫూలే కాలపు కాంగ్రెస్ స్థాపకులు పచ్చి మోసకారులని ఫూలే తేల్చి చెపుతాడు పీడిత కులాలకు విద్యని,స్వతంత్రతని అందుబాటులోకి తీసుకురాకుండా వారి హుందాతనానికి విలువ ఇవ్వకుండా వారి భావోద్వేగాలను ప్రతిఫలించకుండా దేశభక్తి గురించి ఎవరు ఏం మాట్లాడినా అది అర్థంలేనిదవుతుందని అది కాంగ్రెస్ పార్టీకి బాగా వర్తిస్తుందని ఫూలే అవగాహన

" There can not be a 'Nation' worth the name until and unless all the people ……. such as Shudras, Ati-Shudras (untouchables) Bhils (tribals) and fishermen etc., become truly educated, are able to think independently for themselves and uniformly unified and emotionally integrated. If (a tiny proportion of the population such as) the upstart Aryan Brahmins alone were to found the "National Congress", who will take any notice of it?"

ఈలోతయిన సామాజిక అవగాహన 'జాతికి' Marcel Mauss ఇచ్చిన నిర్వచనానికి అతి దగ్గరగా ఉంది సామాజిక అడ్డుగోడలు కూలదోయకుండా; వ్యక్తి స్వేచ్ఛ తగినంతగా అభివృద్ధి కాకుండా;కనీస సామాజిక సమానత్వం లేకుండా ఒక జాతి మనుగడలో ఉండలేదని 1969 లో Marcel Mauss చేసిన వాదనకంటే ఫూలే 1885 లో చేసిన వాదన మరింత మెరుగ్గా కనిపిస్తుంది అందుకే తనకాలపు సంస్కరణ ఉద్యమాలకీ,కాంగ్రెస్ పార్టీకీ దూరంగా ఉండి భారతదేశంలో తొలిసారిగా కింది కులాల ఉద్యమ సంస్థను స్థాపిస్తాడు ఫూలే

ఈరోజు హిందుత్వ శక్తులు ముందుకు తీసుకొచ్చిన దేశభక్తి, జాతీయవాద చర్చకు గూడా ఫూలే వాదన తగిన సమాధానమవుతుందని ఆయన మాటల్ని పరిశీలించిన ఎవరయినా తేలిగ్గా ఒప్పుకుంటారు. ఫూలే కున్న మన సమకాలీన అనుగుణ్యతను గురించి మరింతగా చర్చించే ముందు, తనకాల భారతీయ సమాజంలో ఆయన సాగించిన సామాజిక మేధోపర ఆచరణ ఏంటి? దీనివల్ల పందొమ్మిదవ శతాబ్దపు భారత సమాజానికీ, నేటి సమాజానికీ సమకూరిన ప్రత్యేక చేకూర్పు ప్రయోజనం ఏంటి? అనే విషయాల్ని పరిశీలిద్దాం

ఫూలే గురించి మాట్లా డుతూ ఆయన సమకాలీనుడు సాంఘీక సంస్కర్త మానూ పరమానంద్ కులదాస్యం నుంచి కింది కులాల మనసుల్ని విముక్తి చేయడానికి పోరాడిన తనకాలపు మహాయోధుడు అని కీర్తించారు. బ్రాహ్మణ ఆధిపత్యానికి లొంగిపోకుండా సూద్రుల్ని, అతిసూద్రున్నీ నిలువరించి ఆక్రమంలో వారిని కుల వైషమ్యాలకు, పెత్తనానికి, దోపిడీకీ వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో భాగస్వాముల్ని చేయగలగటమే మహాత్మా జోతిబా ఫూలే సాధించిన ఘనత. ఇది చెయ్యటానికి కావలసిన భావజాల గ్రంధాల్ని రాయటం, భోదించటం, ఆచరించటం,పందొమ్మిదవ శతాబ్దపు పీడితకులాల పోరాటాలకు ఒక సంస్థాగత రూపునివ్వటం–ఇవి ఫూలే మరాట సమాజానికీ తద్వారా భారతీయ సమాజానికీ ఒనగూర్చిన ప్రయోజనాలు. ఈ అర్ధంలోనే ధనుంజయ్ కీర్ లాంటివాళ్ళు ఫులేని భారతీయ సామాజిక విప్లవ పితామహుడని వర్ణించారు. బ్రాహ్మణీయ పితృసామిక సిద్ధాంతాన్ని విశ్లేషించి విపులీకరించిన తొలితరం మేధావిగా ఫులేని గుర్తించారు ప్రముఖ చరిత్రకారులు ఉమా చక్రవర్తి యూరప్ కి హెగల్ చేసినట్లు భారతదేశానికి 'చారిత్రక తర్కాన్ని' నిర్మించిన మహానుబావుడు ఫూలే అని D.P. దేశ్ పాండే వాదించారు. "Phule was the first Indian system builder" అని ఆయన నొక్కి చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అయితే ఫులేని తన గురువుల్లో 'ఒకరి' గా తెలియజేశారు.

1826 నుంచి 1890 వరకు జీవించిన మహాత్మా ఫూలే తనకాలపు భారతీయ సమాజానికి ముఖ్యంగా మహారాష్ట్ర సమాజానికి గొప్ప పురోగామి భావజాలాన్ని, దోపిడీ వ్యతిరేక ఉద్యమాన్ని చవి చూపించారు. ఫూలే సీన్ లోకి వచ్చేనాటికి 'ప్రార్ధనా సమాజం', 'బ్రహ్మసమాజం', 'సార్వజనిక సభ', 'ఆర్యసమాజం' లాంటి సంఘ సంస్కరణోద్యమాలు మంచి జోరుమీదున్నాయి. తొలినాళ్ళలో కొంత ఆర్యసమాజంలో సానుభూతిగా ఉన్నప్పటికీ క్రమంగా ఈ సంఘాలకు ఫూలే దూరంగా జరిగాడు. పీడిత కులాల్ని వంచించి అగ్రకుల పెత్తనాన్ని ఆధిపత్యాన్ని నెరపడానికి బ్రాహ్మణ మేధావులు పన్నిన పన్నగాలే ఈ సంఘాలని ఫూలే వాటిని వ్యాఖ్యానించాడు. బ్రిటిష్ మేధావుల విమర్శనుంచీ, దాడినుంచీ హిందూయిజాన్ని కాపాడుకొనే రక్షణ కవచాలుగా పనిచెయ్యటానికి ఈ సంఘాలు రంగంలోకి దిగాయని ఫూలే వాదించాడు. కులాన్ని విమర్శిస్తూ నే కులవ్యవస్థను పాటించటం ఈ సంస్థల కపటత్వానికి నిదర్శనమని ఎత్తిచూపాడు ఫూలే. రనడే కానీ దయానంద సరస్వతి కానీ హిందూ ఆచార్యలకూ,ఆచరణకు ఒక న్యాయబద్ధతని, హేతుబద్ధ సమర్ధననీ సాధించటానికి కృషిచేస్తూ పీడిత కులస్తు లమీద అగ్రకుల ఆధిపత్యాన్ని శాశ్వతీకరిచటానికి ప్రయత్నిస్తు న్నారని కుండబద్దలు కొట్టినట్లు విశ్లేచించాడు ఫూలే. వీరి పని వల్ల కులవ్యవస్థకు ఎదురు లేకుండా పోయే ఆవకాశం ఉందని పీడిత కులాల్లో ప్రచారం చేసాడు. పాశ్చాత్య భావనలయిన వ్యక్తి స్వేఛ్ఛ, సమానత్వం, మానవ హుందాతనం, హక్కుల ప్రాధాన్యత ప్రచారంలో ఉన్న ఆనాటి సామాజిక వాతావరణంలో కిందికులాల ప్రజలకు ఫూలే విశ్లేషణ తక్షణం బోధపడింది

ఆనాటి రాజకీయ రంగంలోకూడా బ్రాహ్మణ ఆదిపత్యమే ఉన్నదని ఫూలే తేల్చి చెప్పాడు. 1885 లో స్థాపితమయిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణుల రాజకీయ ఆధిపత్యానికి తార్కాణమని వాదించాడు. భారత ప్రజలందరికీ సంబంధించిన పార్టీగా తనను తాను ప్రొజెక్ట్ చేసుకున్న కాంగ్రెస్ పార్టీ కేవలం అగ్రకులాల ప్రయోజనాలకోసం, వారి రాజకీయ స్వప్నాల సాకారం కోసం ఆవిర్భవించిన పార్టీ అని ఫూలే సరిగానే పసిగట్టాడుబ్రిటీష్ రాజ్యాధికారం మీద వత్తిడి తెచ్చే బ్రాహ్మణ కూటమిగా మాత్రమే ఫూలే కాంగ్రెస్ పార్టీని వర్ణించాడు కాంగ్రెస్ మాట్లాడే జాతీయవాదం అల్పసంఖ్యకులయిన బ్రాహ్మణుల రాజ్యాధికార కాంక్షేకానీ, అడుగుజనం ఆశల్ని అది ప్రతిఫలించదని వెల్లడిచేశాడు నిజమయిన జాతీయవాదం అధిక సంఖ్యాకులుగా ఉండి, కిందికులాల్లో పుట్టిన కారణంగా తక్కువ తరహామానవులుగా బతుకుతూ అవమానల్తో, ఆకల్తో కాగిపోతున్న అడుగుజనం ఆత్మను ప్రతిఫలించాలనీ ఆ విశాలత్వం కాంగ్రెస్ పార్టీకి వర్తించదనీ ఫూలే భావిఃచాడు. ఈ కారణంగా అడుగుజనం కాంగ్రెస్ పార్టీని పట్టించుకోరనీ పట్టించుకోవద్దని ప్రచారం చేసాడు

అగ్రకుల మేధావుల చైతన్యం హిందూమత సంస్కరణోద్యమాల ద్వారా, కాంగ్రెస్ రాజకీయ కాంక్షల ద్వారా బయటపడిన సమయంలోనే ఫులేలాంటి కిందికుల మేధావుల చైతన్యం వీటికి భిన్నమయిన సాంఘిక విప్లవమోద్యమం ద్వారా వ్యక్తమైంది. ఈ నేపద్యంనుంచే ఫూలే తన సహచరుల్తో కలసి 'సత్యశోధక సమాజం' ను 1873 సెప్టెంబర్ 24 న స్థాపించారు ఇంగ్లీషు వాళ్ళ పరిపాలనలో కింది కులాలకు చదువుకొనే అవకాశం, హక్కుల్ని సంపాదించుకొనే అవకాశం మనుగడ నైపుణ్యాన్ని, జీవన నేర్పరితన్నాన్ని సాధించుకొనే వనరులు చేకూరుతాయని ఫూలే ఆయన సహచరుల ఆశ ఇవి సమకూరకుండా వచ్చే రాజకీయ స్వతంత్రం వల్ల దళిత – బహుజనులకు వీటిని శాశ్వతంగా అందని పరిస్థితిని బ్రాహ్మణీయ అధికార వర్గాలు కల్పిస్తాయని కూడా వీరి భయంసత్యసోధక సమాజ లక్ష్యాల్ని ఈ కోణం నుంచే ఫూలే రూపొందించారు. విద్యనీ, జ్ఞానాన్ని, హేతుబద్దతని కిందికుల ప్రజలకి అందుబాటులోకి తేవడం సంస్థ ప్రధాన లక్ష్యం పుట్టుక మరణం, పెళ్లి ఇంకా ఇతర సందర్భాల్లో బ్రాహ్మణ పురోహితుల ప్రమేయంలేకుండా కార్యక్రమాల్ని తర్కబద్దంగా నిర్వహించటం మరో లక్ష్యం. మానవ హక్కుల స్పృహని, స్త్రీలకు సమానంగా గౌరవంగా చూడవలసిన ఆవశ్యకతని ప్రచారం చేయటం వీటికి అడ్డుపడుతున్న కుల పితృస్వామిక భావజాలాన్ని ఎండగట్టటం ఎదుర్కొని నిలబడటం మరో లక్ష్యం. కిందికులాల ఐక్యత వారి స్వీయ తత్త్వం అందులో భాగంగా వారి సంస్కృతి ఉన్నతీకరించటం కూడా సంస్థ కార్యక్రమాల్లో ముక్యమై పోయింది భారతదేశ చరిత్రలో కిందికులాల ఐక్యత ప్రాతిపదికగా నిర్మితమైన తొలి సాంఘిక విప్లవ సంస్థగా సత్యశోధక సమాజాన్ని Rosalind O’Hanlon పేర్కొన్నారు. సైద్దాంతికంగా,ఆచరణ పరంగా సత్యసోధక సమాజ్ తన తరువాత రాబోయే సాంఘిక రాజకీయ ప్రత్యాన్మాయ భారత ఉద్యమాలకు తొలి ఆధారమని చెప్పిన వాళ్ళు ఉన్నారు. ఈ దేశంలో కిందికులాలు

సాగించిన సామాజిక విప్లవాన్ని ఒక గొప్ప మలుపుగా సత్యశోదక్ సమాజ్ నిలుస్తుందని రూఢీగా చెప్పొచు.

సత్యశోధక సమాజ్ ను స్తాపించక ముందునుంచే ఫూలే రాసిన పుస్తకాలు కరపత్రాలు, సాగించిన ఆచరణా ఆయన సామాజిక చింతనను పట్టిస్తాయి ఆధునిక ఆలోచనపరుల్తో పోలిస్తే ఫూలే చాల ముందున్నట్లు మనకర్ధముతుందిభారతీయ ప్రజల సాంఘీక- రాజకీయ పోరాటాలు విశ్వజనీనతను సంతరించుకొంది ఫూలే ఆలోచనల ఆధారంగానేనని సామాజిక శాస్త్రవేత్తలు గుర్తించారు "Phule's theory can be looked at as a kind of incipient historical materialism in which economic exploitation and cultural dominance are interwoven" అంటారు Gail Omvedt. వర్గ సిద్ధాంతానికి భిన్నంగా కులాల వైరుద్యాలే ఇక్కడ పోరాటాలకీ తద్వారా సామాజిక చలనానికీ దారితీస్తాయని విపులీకరించాడు. శూద్ర – అతిశూద్రా కులాల కూటమికీ, బ్రాహ్మణ మత, పాలన కూటమికీ మధ్య ఉన్న వైరుధ్యమే భారత సమాజ వైరుధ్యమని ఫూలే సూత్రీకరించారు. జీవితాన్ని ఆర్థిక సంబంధాలు కాదనీ, గెలుపు, బలం, అధికారం, భావజాలం నడుపుతాయనీ భారతీయ సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని మహాత్మా ఫూలే విశ్లేషించి చూపారు Foucault కంటే ఎంతోముందే జ్ఞానానికీ అధికారానికీ ఉన్న సంభందాన్నీ అవి జీవన చలనానికి చోదక శక్తులుగా వ్యవహరిస్తున్న తీరుని ఫూలే విపులీకరించారు విద్యనీ, జ్ఞానాన్ని దూరం చెయ్యటం ద్వారా కింది కులాలకు సంపదనీహక్కుల్నీ బ్రాహ్మణ ఆధిపత్య వర్గాలు దూరంచేయగలిగాయని వివరణాత్మకంగా తన రచనలలో ఫూలే విశ్లేషించారు Gulamgiri, Shetkaryaca Asud, Sarvajanik Satya Dharm, Tratiya Ratna, Priest- craft Exposed, ఇంకా కొన్ని డాక్యుమెంట్లు, కరపత్రాలు, కవితలు – ఫూలే రచనల సారాన్నీ, ఆలోచనల లోతునీ అందిస్తాయి

"Without education knowledge is lost; without knowledge development is lost; without development wealth is lost; without wealth Shudras are ruined" అంటూ విద్య ప్రాముఖ్యతని వెల్లడిస్తారు ఫూలే

చరిత్రని పుక్కటి పురాణాలుగా దిగజార్చిన బ్రాహ్మణ వర్గాల్ని దుయ్యబడుతూ పురాణాలకు కులస్వభావం ఉందని విశ్లేషిస్తాడు ఫూలే పురాణాల్లోని దేవుళ్ళంతా అగ్రకులాలకు చెందుతారనే ఫూలే ఆలోచన తదనంతరకాలంలో దళిత బహుజనులకు కొత్త చూపునిచ్చింది.

కులవ్యవస్థ మూలం గురించి మాట్లాడుతూ ఆర్యులు ప్రాచీన భారతదేశం మీద దండెత్తి ఎక్కడున్న మూలవాసుల్ని నయంతో భయంతోనూ జీవించి లొంగదీసుకొని తమకు తాము బ్రాహ్మణులుగా చెప్పుకొని ఎదురుతిరిగిన దేశీయ వాసుల్ని తక్కువకులస్తులుగా చిత్రించారని ఫూలే సిద్ధాంతీకరించినారుమూలవాసుల మీద తమ ఆధిపత్యాన్ని, పెత్తనాన్ని నిలిపి ఉంచుకొనటానికే పురాణాల్నీ, కులవ్యవస్థనీ, క్రూరమైన ప్రవర్తనా నియమావళినీ రూపొందించారని ఫూలే తర్కిస్తాడు " In order, however, to keep a letter hold on the people they devised that weird system of mythology, the ordination of caste, and the code of crude and inhuman laws to which we can

find no parallel among the other nations". ఇదీ 'గులాంగిరి' లో ఫూలే చేసిన ప్రధాన వాదన. ఇందులో భాగంగానే చదువునూ, జ్ఞానాన్ని మూలవాసులకు దూరంచేసి వారిని శాశ్వతంగా ఆధారితులిగా చేసే కుట్ర జరిగిందని ఫూలే వివరిస్తారు కులవ్యవస్థకు అంబేద్కర్ అశాస్త్రీయమనితేల్చి చెప్పారు. చాలామంది చరిత్రకారులు ఫూలే సిద్ధాంతంలోని అతివాస్తిని నిరసించారు అయితే ఆర్యులు పదిదశల్లో మూలవాసుల్ని ఆక్రమించుకున్న దానికి 'దశావతారాలు' సాహిత్యపరమయిన సాక్ష్యమని ఫూలే చేసిన విశ్లేషణ ఇప్పటికీ కిందికులాల ప్రజానీకానికి ఆమోదయోగ్యంగా ఉండిపోయింది. ఈ ధోరణినుంచే దక్షిణ భారతదేశంలో ద్రవిడ ఉద్యమాలు నడచినాయి. ఏది ఏమయినప్పటికీ పురాణాలు అగ్రకుల ఆధిపత్యాన్ని ప్రచారంచేసే సాధనాలుగా పనిచేస్తున్నయనే సమకాలిన దళిత బహుజన ఉద్యమాల దృక్కోణానికి మూలం మాత్రం 'గులాంగిరి' లో ఫూలే చేసిన విశ్లేషణే అని సామాజిక శాస్త్రజ్ఞులు ఒప్పుకుంటారు.

భావజాలం పనైపోయిందని (End of Ideology) ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బారతీయ సామాజిక వ్యవస్థని భావజాలమే నడుపుతుందని దళిత బహుజనులు విశ్లేషించి చూపటానికి ఫూలే ముందుకు తెచ్చిన కులభావజాలం అనే భావనే కారణం. సమాజంలో ఎవరిని వారు ప్రాతినిధ్యీకరించుకొనే పద్ధతిలో భావజాలం ఇమిడి ఉంటుందని Terry Eagleton చెప్పటానికి కనీసం వందేళ్ళముందు, దరిదాపుగా కార్ల్ మార్క్స్ వర్గసిద్ధంతాన్ని అభివృద్ధి చేస్తున్న సమయంలో జోతిబాఫూలే భావజాలం భౌతిక సమాజాన్ని ఎలానడిపిస్తుందో వివరించి చూపారు భారతీయ సమాజంలో భావజాలం అంటే అగ్రకుల ఆదిపత్యాన్ని, కిందికులాల దీనత్వాన్ని నిలిపి ఉంచడానికి ఉపయోగపడే భావాల, విశ్వాసాల సముదాయమని ఫూలే ప్రకటించారు. అంటే కుల భావజాలం అగ్రకులస్తులకీకింది కులస్తులకీ వేరు వేరు ప్రవర్తనా నియమాల్ని, వృత్తుల విలువల్ని ఆపాదించి వాటిని జనం ఆమోదించే తర్కాన్ని దాని అనివార్యతని అభివృద్ధి చేస్తుంది కుల భాదితులకి వారి భాధ ధర్మబద్ధమైనదనీ తప్పనిసరి దైవ నియమమనీ నచ్చ జెప్పటం ద్వారా తక్కువ తనాన్నీ అదితెచ్చే జీవన పరిణామ ఫలాన్ని పీడిత కులస్తులు సొంతం చేసుకోనేట్లు చేస్తుంది కుల భావజాలంలో బందీలుగా ఉన్నందువల్ల జనానికి సహజ ప్రవర్తన పరాయిదైపోతుందని ఫూలే వాదిస్తాడు అసహజమైంది సహజమైంది గాను సహజమైంది అసహజంగానూ, న్యాయం అన్యాయంగాను, అన్యాయం న్యాయంగాను కనిపించే క్రమంనుంచి రూపుదిద్దుకున్న కిందికులాల ప్రవర్తనా దుస్థితిని'గులాంగిరి' అని పిలిచాడు ఫూలే. అణచివేసేవాడు ఆపద్బాంధవుడు గాను, ఆప్తుడు అవతలివాడుగాను అగుపించే దీనమానసిక స్థితిలోకి నెట్టబడిన కింది కులాలనుంచి ప్రహ్లాదులు, విభీషణులు, గుహ్రుడవా, శబరీ లాంటి 'బ్రాహ్మణీయ తోలుబొమ్మలు' అందుకే పుట్టుకొచ్చారు పురాణాల్లో వీరికి వచ్చిన గౌరవం వీరి గులంగిరికి అందిన బహుమతిఫూలే చేసిన ఈ విశ్లేషణ ఎంతోమంది దళిత బహుజనలకు ఈనాడు వర్తిస్తుందితప్పుడు చైతన్యాన్ని ప్రదర్శించే పీడిత కులస్థుల ప్రవర్తనా మూలాల్ని ఇది బయటపెడుతుంది

భావజాలం పెట్టే ఇలాంటి భ్రమల్నుంచీ మానసిక దాస్యం నుంచీ పీడిత కులస్తుల్ని విడిపించాలనే సత్యశోదక సమాజ్ ఆద్వర్యంలో ఫూలే విద్యనీ, జ్ఞానాన్ని హేతు భద్దతనీ ప్రచారం చేసారు. నాటకాలద్వార, బ్యాలేడ్ల ద్వారా, 'తమాషా' కళాప్రక్రియ ద్వారా గ్రామాల్లో చిన్న పట్టణాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వర్తించారు. తమ వృత్తిద్వారా బ్రాహ్మణులు కింది జనాన్ని వంచించే తీరుని వర్ణించారు. తమ చదువు ద్వారా బ్రిటిష్ ప్రభుత్వ పాలనలో ఉద్యోగాలు పొంది ఆ అధికారం ద్వారా బ్రాహ్మణులు సాగిస్తున్న దోపిడీనీ, అజమాయిషీనీ అధిక్షేపించారు. ముఖ్యంగా యస్సీ, బిసి కులాలకోసం ఎన్నో పాఠశాలల్ని నిర్మించారు. వాటిని నడపడానికి ఎన్నో పోరాటాల్ని చేశారు. తన జీవిత ఆచరణలో ఫూలే అడుగడుగునా బ్రాహ్మణీయ పితృస్వామిక భావజాలాన్ని ఎదిరించాడు. 'కడుపు'కు గురయిన బ్రాహ్మణ విధవ స్త్రీలకోసం కాన్పుకేంద్రాల్ని స్థాపించాడు ఫూలే. అక్కడ పుట్టిన అనాధ బాల బాలికలకోసం పెంపక భాద్యతనీ చేపట్టారు. తన భార్య సావిత్రీబాయి ఫులేకి చదువు నేర్పి ఉపాధ్యాయురాలిగా శిక్షణనిస్తాడు అంటరాని ఆడపిల్లలకోసం పెట్టిన బడిని నిర్వహించే స్థాయికి ఆమెను తీసుకువస్తాడు సత్యశోధక్ సమాజ్ కార్యక్రమాల్లో భాగంగా తారాబాయి షిండే లాంటి స్త్రీలను మంచి రచయితలుగా వక్తలుగా తయారు చేసాడు. పండిత రామభాయి అనే బ్రాహ్మణ స్త్రీని ఆమె క్రిస్టియన్ మతం తీసుకున్న కారణంగా,బ్రాహ్మణులు అవమానించినప్పుడు ఫూలే తన అనుచరులతో ఆమె పక్షాన నిలిచి స్త్రీ స్వేఛ్ఛను ప్రోత్సహించారు.

కింది కులాల్ని కానీ, అగ్రవర్ణ స్త్రీలను కానీ వంచించిన తాత్విక సారాంశాన్ని బ్రాహ్మణ పండితులు 'హిందూయిజం' అని పిలిచారని ఫూలే గట్టిగా నమ్మాడు. ఇతర దళిత బహుజన నాయకుల్లో ఫూలే కూడా ప్రత్యామ్నాయ మతధర్మం కోసం అన్వేషించాడు. సమతనీ, స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రభోదిస్తూ హేతుబద్ద విలువల్ని ప్రతిపాదిస్తూ 'సార్వజనిక్ సత్యధర్మ' అనే తన చివరి గ్రంధాన్ని ఫూలే ప్రచురించారు.'హిందూయిజం' అనేది అసలు ఒక మతమే కాదని, అది ఒక మూఢవిశ్వాసమనీ, జిత్తులమయిమని ఆధిపత్య సాధనమనీ ఇందులో వాదించారు. నిజమయిన సెక్యులరిజమంటే ఏంటో, ఒక ఆదర్శ కుటుంబాన్ని చూపటంద్వారా, ఫూలే వివరించాడు. ఆ కుటుంబంలో తండ్రి బుద్దిస్టు తల్లి క్రిష్టియెన్ కూతురు ముస్లిం కొడుకు సత్యధర్మవాది. ఫూలే ఆదర్శకుటుంబంలో 'హిందూ'కు ఆస్కారం లేదు బ్రాహ్మణుల్ని మార్పుకు గురికాని చెడ్డవాళ్ళ చట్రంలోనే చూడడు ఫూలే. వారిని 'భూసురులు'గా కీర్తించే మతాన్ని పక్కకు బెట్టి మానవులుగా పరివర్తన చెందివస్తే వారికి స్వాగతం అనికూడా ఫూలే ఈ పుస్తకంలో రాసారు.

ఫూలే ముందునుంచీ సూద్ర – అతి సూద్రా ఐక్యతని ప్రతిపాదిస్తూ వచ్చారు ఐక్యత సాంస్కృతిక ప్రాతిపదిక లేకుండా రాదని గమనించటం వల్లే సూద్ర– అతి సూద్రుల్ని మూలవాసి క్షత్రియులుగా వర్ణించాడు. బలిచక్రవర్తి కేంద్రంగా ఎన్నో సానుకూల సాంస్కృతిక ప్రతీకల్ని నిర్మించాడు ఒక జనరంజక సంస్కృతికి బీజాలు వేసాడు. Rosalind O'Hanlon అభిప్రాయ పడినట్లు గా ఆంగ్లేయు

పాలకుల్ని సూద్ర – అతి సూద్ర కూటమి వైపునకు మొగ్గేటట్లు చేసే ఉద్దేశంతోనే ఫూలే క్షత్రియ హోదాని వారికి కట్టబెట్టి ఉండొచ్చు అంతిమంగా తమ ఆచరణలో ఆంగ్లేయులు 'ఎగువజనం' వైపే మొగ్గుచూపారు ఫూలే మరణానతరం సత్యశోధక సమాజ్ వివిధ పరిణామాలకు లోనయ్యింది. ఆయన మరణం తరువాత సంవత్సరానికి పుట్టిన అంబేద్కర్ చేయబోయే ఉద్యమానికి గట్టి పునాదులు పడ్డా యిఒకరకంగా ఫూలే సాగించిన ఉద్యమం అస్తిత్వ ఉద్యమాల తొలిపాది

ఫూలే ఆచరణనీ, సిద్ధాంతాలని అవి నిర్వర్తించిన సామాజిక పాత్రనీ కుదించి చూస్తే తేలే విషయాలు : కిందికులాల మనసుల్ని కులదాస్యంనుంచి విముక్తి చేయటానికి జీవితాంతం శ్రమించిన మహనీయుడు మహాత్మా జోతిబా ఫూలే. పందొమ్మిదవ శతాబ్దపు బ్రాహ్మణేతర ఉద్యమానికి నాయకత్వం వహించి సూద్ర – అతి సూద్ర ఐక్యపోరాటాలకి అంటే దళిత బహుజన ఐక్యపోరాటాలకి ఊపిరిలూదిన తొలి సామాజిక విప్లవకారుడు. చెప్పిన దానికీ చేసినదానికీ ఎడంలేకుండా చూసుకున్న అతి తక్కువమంది పీడిత కులనేతల్లో ఫులేది విశిష్ట స్థానం జాతి గురించీ జాతీయోద్యమం గురించీ కులద్రుక్పదంనుంచి సహేతుకంగా అభిప్రాయాలను వెలిబుచ్చి అసలయిన దేశభక్తంటే అడుగుజనం ఆత్మల ఆవిష్కరణే అని విపులీకరించిన తొలి భారతమేధావి. బ్రాహ్మణుల మతాధికారం ద్వారా, పరిపాలనాధికారం ద్వారా విద్య, మానవహక్కులు, సమానత్వం, స్వేచ్ఛ పీడితకుల ప్రజలకి ఏవిధంగా దూరమయ్యాయో విశ్లేషించి చూపి అవి వారి విముక్తికి ఎలా దారి తీస్తాయో చెప్పిన తొలితరం సాంఘిక సంస్కర్త. కిందికులాల ప్రయోజనం కోసం బ్రిటీష్ ప్రభుత్వం ప్రతినిధులతో లాబీయింగ్ చేయ్యటాన్ని గూడా వెనుకాడని నాయకుడు. మరాఠా ఐడెంటిటీని రూపొందించే క్రమంలో మొత్తం కిందికులాలకు ఒక సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మించటానికి ప్రయత్నించాడు. పురాణాల్ని వినిర్మించటం (deconstruct) ద్వారా కిందికులాలకు ఒక చరిత్రను నిర్మించటం ద్వారా సబల్టర్న్ చరిత్రకు విత్తనాలు నాటాడు అటు క్లాస్ నీ ఇటు మాస్ నీ సమానంగా ప్రభావితం చేసి విశాల ఉద్యమాన్ని నిర్మించిన అరుదయిన నేత ఫూలే. స్త్రీవాద ధోరణిని సానుకూలంగా ప్రదర్శించిన తొలి ఆలోచనాపరుడూ, ఆచరణా శీలి కూడా మహాత్మా జోతిబా ఫులేనే. తన మొత్తం కృషిద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గాన్ని సుగమం చేసినవాడు ఫులే